మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :238 ఎడిటర్: గౌడిశాల సోమయ్య సోమవారం 27-01-2025 పేజీలు :4 వెల : 2రూ

## రిపబ్లిక్‌డే సందర్భంగా అదిరిపోయే న్యూస్.

# తెలంగాణలో నాలుగు పథకాలకు శ్రీకారం..



తెలంగాణలో ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహలక్ష్మి, 500రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టింది. వీటిలో మొదటిది కొత్త రేషన్ కార్డుల పథకం. తెలంగాణ ప్రజలు పదేళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు.రెండో పథకం రైతు భరోసా. సాగుకు అనుకూలమైన భూములకు ఒక్కో ఎకరానికి 12 వేల రూపాయలు అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. సాగుకు యోగ్యంకాని భూములకు రైతుభరోసా వర్తించదు. అర్హులైన రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బు జమచేయనుంది.

మూడో పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో 12 వేల రూపాయల ఆర్థికసాయాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అందించనుంది రేవంత్ ప్రభుత్వం. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది.ఇక నాలుగో పథకం ఇందిరమ్మ ఇల్లు. ఇంటి స్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకోవడానికి.. ఇంటి స్థలం లేనిపేదలకు ఇల్లు అందించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చిన తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80 లక్షల 54 వేల దరఖాస్తులు వచ్చాయి.

ఈ నాలుగు పథకాలను తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని చంద్రవంచ గ్రామంలో లాంఛనంగా ప్రారంభిస్తారు సీఎం రేవంత్ రెడ్డి. ఇప్పటికే పథకాల అమలు కోసం ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున నియమించింది ప్రభుత్వం. గ్రామానికి నలుగురు మండల స్థాయి అధికారులను అపాయింట్ చేసింది.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపింది ప్రభుత్వం. మార్చి 31లోగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని లబ్ధిదారులకు పథకాలు వర్తించేలా ప్రణాళికలు రూపొందించామంది. అసలైన లబ్దిదారులకు అన్యాయం జరగొద్దని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. అనర్హులకు పథకాలు వర్తింపజేస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

## కనీసం 5 అవార్డులు కూడా ఇవ్వలేదు..

# తెలంగాణపై కేంద్రం వివక్ష: సీఎం రేవంత్ రెడ్డి



రిపబ్లిక్ డే సందర్భంగా 2025గానూ పద్మ అవార్డులను ప్రకటించింది కేంద్రం ప్రభుత్వం. మొత్తం 139 మందిని పద్మ అవార్డులకు ఎంపిక చేసింది. ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రకటించింది. 139 మందిలో 23 మంది మహిళలు, 10మంది విదేశీయులు కూడా ఉన్నారు. ఈసారి ఏడుగురు తెలుగువారికి పద్మ అవార్డులు వరించాయి. వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డికి పద్మ విభూషణ్ అవార్డు వరించింది. అలాగే కళల రంగంలో నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. విద్య సాహిత్యంలో కేఎల్ కృష్ణకు, కళల విభాగంలో మాడుగుల నాగఫణిశర్మకు, సాహిత్యంలో వద్దిరాజు రాఘవేంద్ర చార్య, మిర్యాల అప్పారావుకు పద్మశ్రీ అవార్డు లభించింది. ఇటు తమిళ నటుడు అజిత్, ప్రముఖ నటి శోభన పద్మభూషణ్ అవార్డులకు ఎంపికయ్యారు. టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్‌ను పద్మశ్రీ వరించింది.పలువురు విదేశీయులను పద్మ అవార్డులు వరించాయి. కువైట్ యోగా ట్రైనర్ అల్ సబాహ్, బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురువు జోనాస్ మాసెట్, నేపాల్ జానపద గాయకుడు నరేన్ గురుంగ్‌ను పద్మ శ్రీ అవార్డులకు ఎంపిక చేసింది కేంద్రం. గోవాకు చెందిన వంద ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధుడు లిబియా లోబో సర్దేశాయ్‌కి పద్మశ్రీ అవార్డు లభించింది.

2లో

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా..




ఖమ్మం, జనవరి 26: ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ మాత్రం ఆగదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కేసీఆర్.. గత పదేళ్ల తన పాలనలో నిరుపేదలను పట్టించుకోలేదన్నారు. అలాగే ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతోన్న నాయకుడికి సైతం తాను స్పష్టంగా చెబుతున్నానని.. ఒక్క రేషన్ కార్డు సైతం ఆ సమయంలో వారికి మంజూరు చేయలేదని ఆయన మండిపడ్డారు. వారు.. ఆ సమయంలో ఈ పని చేసి ఉంటే.. నేడు తాము ఈ రేషన్ కార్డులు మంజూరు చేసే అవసరం ఉండేది కాదన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లాలోని కోణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశం భారతదేశమన్నారు. భారతదేశానికి నేడు అత్యంత పవిత్రమైన రోజు.. ఈ దేశ రాజ్యాంగాన్ని ఆమోదింప జేసుకున్న రోజు అని గుర్తు చేశారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు జరుపుతోన్న ఈ నాలుగు పథకాలకు రూ. 45 వేల కోట్ల ఖర్చు అవుతోందని ఆయన సోదాహరణగా వివరించారు.

# వరంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం...


వరంగల్ శివారు ఖమ్మం %-% వరంగల్ మధ్య జాతీయ రహదారిపై మామునూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. ఇనుప స్తంభాల లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి ఆటోల పైన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా ముగ్గురు క్షతగాత్రులు మృత్యువుతో పోరాడుతున్నారు.. డ్రైవర్ పీకల దాకా మద్యం సేవించి లారీ నడపడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు గుర్తించారు.. మత్తులో ఉన్న లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..పొట్టకూటి కోసం ఓరుగల్లుకు వలస వచ్చిన కూలీలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.. మద్యం మత్తులో లారీ నడిపిన ఓ మూరు?డు ఐదుగురి ప్రాణాలను మింగేశాడు.. అతివేగంతో లారీ నడిపి ఘోర రోడ్డు ప్రమాదానికి కారకుడయ్యాడు.. ఈ ప్రమాదం వరంగల్ శివారులోని మామునూరు సమీపంలో జరిగింది.. వైజాగ్ నుండి ఐరన్ లోడ్‌తో వెళుతున్న లారీ అతివేగంగా ఆటోలను వెనుక నుంచి ఢీకొట్టింది.. సడన్ బ్రేక్ వేయడంతో ఆ లారీ బోల్తా పడింది. లారీలో ఉన్న ఐరన్ పోల్స్ ఆటోలపై పడ్డాయి..



ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు చనిపోగా.. మరొక బాలుడు ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.. మరో ముగ్గురు మృత్యువుతో పోరాడుతున్నారు.. మృతులు అంతా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్‌కు చెందినవారుగా గుర్తించారు.. వరంగల్ శివారులో గుడారాలు వేసుకొని నివాసం ఉంటూ జీవనోపాధి పొందుతున్నారు. వారంతా ఆటోలో వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.. ఫుల్‌గా మద్యం సేవించిన లారీ డ్రైవర్%ా% మార్గమధ్యలో పంతిని సమపంలో ఒక ఆటను వెనుక నుండి ఢీకొట్టాడు. అదృష్టవశాత్తు ఆ ప్రమాదంలో ఎవరికి ఏం కాలేదు. అయ్యినప్పటికీ అదే మత్తులో అతను లారీని నడిపి.. మామునూరు వద్ద యాక్సిడెంట్ చేయడంతో.. ఐదరుగురు చనిపోయారు.వెంటనే అప్రమత్తమైన పోలీసులు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. జాతీయ రహదారిపై అడ్డంగా పడిపోయిన ఐరన్ పోల్స్‌ను భారీ క్రేన్ల సహాయంతో తొలగించి లారీని అక్కడి నుండి పక్కకు తొలగించారు.

## ఫిబ్రవరి 15 నుంచి మారనున్న

# రేషన్ కార్డు రూల్స్.




తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ఈ రోజు నుంచి అంటే.. జనవరి 26వ తేదీ నుంచి ప్రారంభించింది. ఈ రేషన్ పథకం దేశంలోని అన్ని రాష్ట్రాలలో పని చేస్తుంది. అయితే ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ఈ కార్డు ద్వారా ఈ వ్యక్తులకు మాత్రమే ప్రయోజనం చేకూరుతోంది. ఈ కొత్త నిబంధన చాలా మందిని ప్రభావితం చేయనుంది. ఈ చట్టం కింద అర్హత ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి ఉచిత రేషన్ సౌకర్యం ద్వారా ప్రయోజనాన్ని పొందనున్నారు.

భారత ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తోంది. ఈ పథకం ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. అటువంటి ఒక పథకం ద్వారా.. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద స్వల్ప ధరకు ప్రజలకు రేషన్ అందిస్తారు. ఈ పథకం దేశంలోని అన్ని రాష్ట్రాలలో పనిచేస్తుంది. ఈ చట్టం కింద అర్హత ఉన్న వ్యక్తులు ప్రభుత్వం నుండి ఉచిత రేషన్ సౌకర్యాన్ని పొందుతారు. అర్హత ప్రమాణాలను నెరవేర్చిన వ్యక్తులు మాత్రమే ఈ పథకం కింద ప్రయోజనం పొందగలుగుతారు.

# హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్నిప్రమాదం..

హైదరాబాద్: నెక్లెన్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరతమాత మహా హారతి కార్యక్రమం

2లో



# సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్

గజ్వేల్, జనవరి 26: మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది నిజమో.. కాదో తెలుసుకొనేందుకు తడి బట్టలతో ఇద్దరం కురుమూర్తి

2లో



## కనీసం 5 అవార్డులు కూడా ఇవ్వలేదు.. తెలంగాణపై కేంద్రం వివక్ష: సీఎం రేవంత్ రెడ్డి

పద్మ అవార్డులపై అసంతృప్తి వ్యక్తం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు. తెలంగాణ నుంచి గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ , గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు లాంటి ప్రముఖులకు పద్మ పురస్కారాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అవుతుందన్నారు. వివిధ రంగాలలో వారు గణనీయమైన కృషి చేసినప్పటికీ గుర్తించలేదని.. 4 కోట్లకు పైగా జనాభా ఉన్న తెలంగాణకు%ా% ప్రకటించిన 139 అవార్డుల్లో కనీసం 5 అవార్డులు కూడా ఇవ్వలేదంటూ కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేశారు రేవంత్‌రెడ్డి.. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాయాలనే యోచనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్టు సమాచారం.

ఇదిలాఉంటే.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి పద్మ అవార్డులకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తాము ఎంచుకున్న రంగంలో చేసిన కృషి, అంకితభావమే వారిని దేశంలోని ఉన్నత పురస్కారాలకు ఎంపికయ్యేందుకు కారణమయ్యాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

మొత్తంగా.. పద్మ అవార్డుల గ్రహీతలను దేశవ్యాప్తంగా ప్రశంసలతో ముంచెత్తున్నారు. పలుచోట్ల కేంద్రం తీరుపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


## సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్

దేవాలయానికి పోదాం.. వస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ సవాల్ విసిరారు.

ఆదివారం గజ్వేల్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. 20 ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీలు కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టి 26 వేల ఎకరాలకే నీళ్లిచ్చారని గుర్తు చేశారు. కానీ సీఎం కేసీఆర్ కేబినెట్‌లో నీటి పారుదల శాఖ మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టి.. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల వద్దే నిద్ర పోయి.. కష్టపడి 6 లక్షలకుపైగా ఎకరాలకు నీళ్లి ఇచ్చామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేసింది తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని పొలాల్లో కృష్ణా జలాలు పారించింది కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని హరీష్ రావు బల్లగుద్దీ చెప్పారు. ఆనాడు ఏ దరఖాస్తు లేకుండా కేసీఆర్ సంక్షేమ పథకాలు ఇయ్యలేదా..? అని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీశారు. 11 విడతల్లో రూ.73 వేల కోట్ల నగదును కేసీఆర్.. రైతు బంధు పథకం కింద అందజేశారన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** సైబరాబాద్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జెండాను ఆవిష్కరించారు. ముందుగా 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 1950, జనవరి 26వ రోజున మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పోలీసులు ప్రజల ధనమాన, ప్రాణాలకు రక్షణగా ఉంటారన్నారు. రాజ్యాంగ ప్రకారం ప్రతీ ఒక్క పౌరుడు చట్టాలను అనుసరించి ఆత్మగౌరవంతో జీవిస్తారన్నారు. పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటామని కంకణ బద్ధులవ్వాలన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలు కనబర్చిన పోలీస్ సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను సీపీ అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు,ఏసీపీలు,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా..

పాలనలో నిరుపేదలను పట్టించుకోలేదన్నారు. అలాగే ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతోన్న నాయకుడికి సైతం తాను స్పష్టంగా చెబుతున్నానని.. ఒక్క రేషన్ కార్డు సైతం ఆ సమయంలో వారికి మంజూరు చేయలేదని ఆయన మండిపడ్డారు. వారు.. ఆ సమయంలో ఈ పని చేసి ఉంటే.. నేడు తాము ఈ రేషన్ కార్డులు మంజూరు చేసే అవసరం ఉండేది కాదన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లాలోని కోణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశం భారతదేశమన్నారు. భారతదేశానికి నేడు అత్యంత పవిత్రమైన రోజు.. ఈ దేశ రాజ్యాంగాన్ని ఆమోదింప జేసుకున్న రోజు అని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు జరుపుతోన్న ఈ నాలుగు పథకాలకు రూ. 45 వేల కోట్ల ఖర్చు అవుతోందని ఆయన సోదాహరణగా వివరించారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల పతకాలు రెపరెపలాడాయి.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రతినిధులు, నాయకులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రమెంత అవసరమో ప్రజలు స్వేచ్ఛగా బ్రతకడానికి రాజ్యాంగం ఒక వరం లాంటిదని సర్వసత్తాక సామ్యవాదలౌకిక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించి నేటికీ సరిగ్గా 75ఏళ్ళుపూర్తి చేసుకొని 76లోకి అడుగు పెడుతున్నామని అన్నారు.ఆదివారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి శేరిలింగంపల్లి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు ,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




శేరిలింగంపల్లి డివిజన్ లో ...శేరిలింగంపల్లి డివిజన్ వార్డు కారాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ .....చందానగర్ డివిజన్ లోని జాతీయ రహదారి వద్ద కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ,స్థానిక నాయకులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గచ్చిబౌలిలో ...గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,వార్డ్ మెంబర్లు,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హఫీజ్ పేట్ లోహఫీజ్పేట్ డివిజన్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నాయకులు,కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జాతీయ జెండాను ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ డివిజన్ లో ...కొండాపూర్ డివిజన్ శ్రీరా నగర్ కాలనీలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ డివిజన్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,వార్డ్ మెంబర్లు ,ఏరియా కమిటీ మెంబర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్నిప్రమాదం..

ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బాణాసంచా పేలుళ్లలో అపశృతి సంభవించింది. హుస్సేన్ సాగర్‌లో రెండు పడవల్లో అగ్నిప్రమాదం జరిగింది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు వ్యాపించాయి బోట్ల దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే ప్రమాద సమయంలో పడవల్లో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం నుంచి క్షేమంగా వారంతా బయటపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీజేపీ ఎంపీలు, ప్రముఖులు ఉన్నారు. ఏడేళ్లుగా భరతమాతకు హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బోట్లలో ఉన్న పలువురికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## మీరకల్ హాస్పిటల్ కమాన్ ప్రారంభించిన మేడ్చల్ జిల్లా టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మేయర్ అమర్ సింగ్..




**మేడిపల్లి జనవరి 26 (నమస్తే హైదరాబాద్):**
పిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఓం విహార్ కాలనీ మెయిన్ రోడ్ హైవే రోడ్డు పిల్లర్ నెంబర్ 94 నందు మిరాకిల్ హాస్పిటల్ ఉమెన్స్ అండ్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమాన్ ని ఆదివారం నాడు మేడ్చల్ జిల్లా టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు మేయర్ అమర్ సింగ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనంతరెడ్డి, మిరాకిల్ హాస్పిటల్ యజమాన్యం. డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ సుహాస్, డాక్టర్ సాత్విక్ రెడ్డి. డాక్టర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న మహేశ్వరి



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 26)** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అనంతుల మహేశ్వరి ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. రెవెన్యూ శాఖలో తను చేసిన సేవకు గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కిందని, ప్రజాసేవలో ముందున్న వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని తహసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది మహేశ్వరిని అభినందించారు.

## ఎస్సారెస్పీ జలాల సాధనకై ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసిన లక్ష్మాపురం గ్రామ రైతులు

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 26)** ఎస్సారెస్పీ జలాల సాధనకై లక్ష్మాపురం గ్రామ రైతులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కి ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాకతీయులు నిర్మించినటువంటి అతిపెద్ద చెరువు రుద్రమ చెరువు అని, రుద్రమ చెరుకు నీరు అందిస్తే చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న రైతులందరికీ కొన్ని వేల ఎకరాల భూమి సస్యశ్యామలం అవుతుందని ఉద్దేశంతో ఎస్సారెస్పీ 70 డిబిఎం కాలువ నిర్మాణం చేపట్టారని, కానీ కాంట్రాక్టర్ యొక్క నిర్లక్ష్యం కారణంగా 70 డిబిఎం కాలువ పూర్తి కాలేదని అన్నారు. రుద్రమ చెరువును ప్రధాన నీటి వనరుగా గుర్తిస్తూ గత ప్రభుత్వం రిజర్వాయర్ గా గుర్తించింది కానీ దానిని పూర్తి చేయలేదని అన్నారు. ఎస్సారెస్పీ 70 డిబిఎం కాలువ ద్వారా మామిడిపల్లి వరకు నీరు వస్తున్నప్పటికీ అక్కడి నుండి ఫణిగిరి,ఫణిగిరి నుండి శాంతినగర్ వరకు మార్గ మధ్యలో కాలువ నిర్మానం సరిగా లేకపోవడం వలన రుద్రమ చెరువు వరకు నీళ్లు రాక సాగు నీరు అందకపోవడంతో శాంతినగర్ లక్ష్మాపురం మేఘ్య తండా,డి కొత్తపల్లి గ్రామ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వచ్చిన కాస్త నీరు దగ్గర్లో ఉన్నటువంటి రైతులు అధికారుల అండదండలతో అక్రమ మార్గంలో నీటిని తరలిస్తూ కింది ప్రాంతం వరకు రాకుండా అడ్డుపడుతున్నారని, అక్రమ నీటి రవాణాను అరికట్టి తమకు తగిన న్యాయం చేయాలని తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు.అందుకు ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ జిల్లా నీటిపారుదల ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.నీటి సమస్యను పరిష్కరించినందుకు అదేవిధంగా ప్రజాపాలనలో భాగంగా లక్ష్మాపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు గాను గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని లక్ష్మాపురం గ్రామ ప్రజలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గండెల ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు, రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కమీషనర్ ఉపేందర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఆదివారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, జిహెచ్ఎంసి శాఖల అధికారులు,బిజెపి రాష్ట్ర నాయకులు కసి రెడ్డి భాస్కర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి, డిఈలు, ఏఈలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ జనవరి 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్స్టేషన్లో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలో భాగంగా ఎస్ హెచ్ ఓ పందిరి పరుశురాం జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. పరశురాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని ఆవాహనం చేసుకోవాలని, గణతంత్ర దినోత్సవం కేవలం గతాన్ని వెనక్కి తిరిగి చూడడమే కాదు భవిష్యత్తును ఊహించడం కూడా అని అన్నారు. పోలీస్ స్టేషన్ విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని ఈ జంగయ్య యాదవ్, ఘట్కేసర్ ఫార్మర్స్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రామ్ రెడ్డి, డీ ఐ శ్రీనివాస్, ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, నరసింహ, శ్రీకాంత్, శేఖర్, వంశీ గౌడ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనపూర్ లో నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించిన కె.కేశవరావు




**ఘట్కేసర్ జనవరి 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ పబ్లిక్ ఎఫైర్ సలహాదారుడు కేశవరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కేశవరావు మాట్లాడుతూ పేద, ధనిక తేడా లేకుండా చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్మణ్ అన్నారు, ప్రజా పాలన ద్వారా రాష్ట్ర ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు, సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందజేయడమే మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు.76వ గణతంత్ర దినోత్సవం ఎప్పుడు తీసుకొని నాలుగు పథకాలు ప్రారంభించడంతోపాటు ఎంపిక చేసిన లబ్ద కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారందరికీ ప్రొసిడింగ్ కాఫీ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్పెషల్ ఆఫీసర్ శశాంక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జగ్గయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వదిలేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**పోచారం జనవరి 26(నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలో సోమవారం (27.01.25)
నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1400 నుండి 1600 వరకు పోచారం విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్జికె బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమిరేల్డ్ హైట్స్, సూర్య నగర్, విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## నాగారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 26)**
నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బ్రహ్మయ్య,పోలీస్ స్టేషన్లో సిఐ రఘువీర్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ డి ఈ పిచ్చయ్య, పంచాయతీరాజ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ డిఇ బాబురావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో కృష్ణకాంత్, సబ్ స్టేషన్ లో ఏఈ మహేంద్ర నాథ్, మహిళా సమైక్య కార్యాలయంలో ఏపిఎం శోభ రాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హర్షవర్ధన్,పశు వైద్యశాలలో వెటర్నరీ డాక్టర్ రవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అని అన్నారు. విదేశీ పాలన పూర్తిగా అంతరించి స్వదేశీయుల చేతిలోకి భారత దేశం వచ్చిన శుభ సందర్భంగా ప్రతి ఏటా రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తారు. ఈ పరేడ్?లో అన్ని రాష్ట్రాలకు చెందిన శకటాలు పాల్గొంటాయి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి తదితరుల సమక్షంలో రాష్ట్రాలు సాధించిన అభివృద్ధిని తెలియజేసే శకటాలు ఈ పరేడ్?లో పాల్గొంటాయని గణతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను తెలియజేశారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు శ్రమించి రాశారని, ఆయన రాసిన రాజ్యాంగం నేడు దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్క పౌరుడు తప్పక తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - మండల ప్రత్యేక అధికారి కె .అశోక్



**నాగారం, నమస్తే హైదరాబాద్: (జనవరి 26)**
ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మాపురం గ్రామంలో రైతు భరోసా కు 572 మంది లబ్ధిదారులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు12 మంది లబ్ధిదారులు,కొత్త రేషన్ కార్డులకు 69 మంది లబ్ధిదారులు,115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్టు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీవో మారయ్య,గ్రామ స్పెషల్ ఆఫీసర్ చందన,ఏవో కృష్ణ కాంత్, ఎం పి ఎస్ ఓ చింతమల రమేష్, పంచాయతీ కార్యదర్శి గోపి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తాసిల్దార్ దయానంద్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 26:**
ప్రజా పాలనలో భాగంగా పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు స్థానిక తహసిల్దార్ దయానంద అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగారం తండాలో ప్రజా పాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించి మాట్లాడారు. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియని పథకాలు రానివారు అధైర్య పడవద్దు అని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మళ్లీ తిరిగి పథకాలు మొదట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సింగారం తండా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 26 రేషన్ కార్డుల 30 ఇందిరమ్మ ఇల్లు 47 రైతు భరోసా 218 నమోదు కావడంతో లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ప్రత్యేక అధికారి నాగులు నాయక్ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఎంపీడీవో శేష్ కుమార్ ఏపీవో కృష్ణ వెంకన్న కార్యదర్శి నర్సింగ్ గౌడ్ శంకర్ నాయక్ శ్రీను నాయక్ కర్ణాకర్ కలకోట్ల మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### – జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి...

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :**76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం యందు నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నగర పరిధిలోని వివిధ కాలానీలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.
ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని చెప్పిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. నేడు ఆయన రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏళ్లు గడిచాయని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి తో సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,ఏనుగుమనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళాఅధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, నరసింహ,శ్రీనివాస్ రెడ్డి,బుల్లెట్ శంకర్,తదితరులు పాల్గొన్నారు.





## రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**ఘట్కేసర్ జనవరి 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రైతు సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బ్యాంక్ వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ల మధ్యల యాదవ్, ఉపాధ్యక్షుడు కే నాగరాజు, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, సాతారా బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ గణతంత్ర దినోత్సవ సంబరాలు



**ఘట్కేసర్ జనవరి 26 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, అంబేద్కర్ కూడలి వద్ద ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య విచ్చేసి జెండా ఎగరవేయడం జరిగింది. ముత్యాల యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని సభ్యులందరూ ఏకమై గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు, జిల్లా కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, సుధాకర్, బాబురావు, మేకల సునీల్, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 26)** ప్రజా ఉద్యమాలకు సారథిగా నిలిచి అనగారిన ప్రజల పక్షాన పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేసినందుకు గాను వేయి గొంతులు లక్ష డప్పులు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం నాగారం మండల కేంద్రంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు హాజరై మాట్లాడుతూ ప్రజా ఉద్యమ కెరటం సామాజిక ఉద్యమాల రథసారధి సుఖదుఖాలతో కొట్టుమిట్టాడుతున్న అనగారిన ప్రజలకు నేనున్నానని భరోసానిస్తూ చేసిన ఉద్యమాలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పురస్కారం పద్మశ్రీ కి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ని ఎంపిక చేయడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల అధ్యక్షులు వంగూరు నరేష్, కళామండలి ట్రాన్స్ నియోజకవర్గం అధ్యక్షులు నిహారిక మాదిగ, సి హెచ్.మల్లయ్య జి వెంకటేశ్వర్లు బి జలంధర్ ఎం సుమన్ రంజిత్ బి మనోహర్ జీ నగేష్ మహేష్ ఎం సోమేష్ శ్రావణ్ మహేష్ సిహెచ్ సోమయ్య జి సైదులు అందే మహేష్ కడారి మహేష్ మామిడి రాంబాబు పంది విజయ్ మామిడి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డ్ సాయి నగర్ కాలనీలోని ఎస్ రావుల సిగ్నేచర్ అపార్ట్మెంట్లో అధ్యక్షుడు వెంకటాచారి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షుడు గోడిశాల సోమయ్య గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు సోమయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ రోజున భారత రాజ్యాంగం అమల్లోపు వచ్చిన రోజు ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో కూడిన సాధికారత కల్పిస్తుందని తెలిపారు దీనిని మనం అందరం గర్వించాల్సిన అవసరం ఉందన్నారు స్వాతంత్రం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన గాంధీ నేతాజీ అంబేద్కర్ భగత్ సింగ్ రాజ్ గురు లాలా లజపతిరాయ్ బాలగంగాధర్ తిలక్ వంటి ఎందరో స్వాతంత్ర సమరయోధుల కృషి ఫలితంగానే స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం భారతదేశము యొక్క గొప్ప ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన వేడుకని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

### పలుకాలనీలలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి...

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారు డివిజన్లోని విహరిక ,శ్రీసాయి నగర్ కమ్యూనిటీ హాల్,సాయి నగర్ కామన్ ,సాయి హిల్స్,క్రాంతి కాలనీ,శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ లలో మరియు కార్ల్ అకాడమీ,ఇంద్రప్రస్థా ఎంక్లేవ్,25వ డివిజన్ పార్టీ ఆఫీస్ నందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.క్రాంతి కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద అశోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా వందన వేడుకలో మేడిపల్లి ఎస్సై నర్సింగ్ రావు తో కలిసి పాల్గొన్నారు.అనంతరం మేడిపల్లి ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో మేయర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కార్పొరేటర్ తో పాటు 25వ డివిజన్ లోని కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు,పేద్దలు.మహిళలు,యువకులు కాలనీ ల వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..







## ఆల్ ఇండియా పైనే ఇన్సానియత్ ఫోరం వారి గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ జనవరి 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, మున్సిపల్ పరిధిలోని జామియా మసీద్ ఎదురుగా ఆలిండియా పయమే ఇన్సాని యత్ ఫోరం వారి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరుశురాం విచ్చేసి జెండా ఎగరవేయడం జరిగింది. సంస్కృత కార్యక్రమాలు, ఐక్యత సందేశాల ద్వారా దేశభక్తి మరియు మానవత్వ స్ఫూర్తిని జరుపుకోవడంలో మాతో చేరండి అని ఆల్ ఇండియాస్ ఫారం వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ పీ ఐ ఎఫ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ ఖాతాబుద్దిన్ నాద్వి సాహెబ్, ఘట్కేసర్ యూనిట్ ప్రెసిడెంట్ఘట్కేసర్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఘట్కేసర్ క్వాలిటీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## హెూలీయా దాసరి సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుక



**ఘట్కేసర్ జనవరి 26 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ, హెూలియో దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవ జరుపుకోవడం సంఘం సభ్యులకు చాలా ఆనందకరమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తమటం సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అనగల రఘు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ జనవరి 25 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అనిల్ కుమార్ జెండా ఎగరవేయడం జరిగింది. అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం వచ్చిన తేదీని మనం జరుపుకోవడం మనం రాజ్యాంగ పట్ల ఉండే గౌరవాన్ని తెలియజేస్తుందని, అందరికీ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రణవ్, చారి, సుధాకర్, రాఘవ, అంజి, కలీం అనిల్, రాజేష్ కుమార్ శివారెడ్డి, రామకృష్ణ, మహేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నమస్తే హైదరాబాద్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఏ ఐ సి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయ బండి పాండురంగ చారి



**మేడిపల్లి జనవరి 26 (నమస్తే హైదరాబాద్):** నమస్తే హైదరాబాద్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను ఆదివారం నాడు ఏ సి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయబండి పాండురంగ చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు రావాలని కోరారు నిజాలు నిర్భయంగా రాయడంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక ముందుండాలని ప్రజా సమస్యలను చూపించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో, నమస్తే హైదరాబాద్ ఎడిటర్ గొడిశాల సోమయ్య గౌడ్ , ముడి మార్టిన్, మని రామ్ నాయక్, తవిటి ప్రశాంత్ ముదిరాజ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..